
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జనగామ
గురువారం 25 జనవరి 2024



ఇంటర్ పరీక్షలకు వేళాయె..



- ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్
- 28 నుంచి థియరీ
- హాజరు కానున్న 9141 మంది విద్యార్థులు
- సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ కల్చరల్, జనవరి 24 : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సమయం ఆసన్నమైంది. త్వరలో పార్లమెంటు ఎన్నికలు రానున్న నేపథ్యంలో గత సంవత్సరం కంటే కాస్త ముందుగానే టైం టేబుల్ సిద్ధమైంది. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భైరి శ్రీనివాస్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఫిబ్రవరి 28 నుంచి థియరీ పరీక్షలు

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే ప్రాక్టికల్స్ తో పాటు థియరీ సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తయింది. ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. కాగా, ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనుండగా, థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలకు 21 పరీక్షా కేంద్రాలు, థియరీకి 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

టైం టేబుల్ ఇలా...

ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను టైం టేబుల్ ఈ విధంగా ఉంది. ఫిబ్రవరి 28 న లాంగ్వేజ్ పేపర్ -1, 29న లాంగ్వేజ్ పేపర్-2, మార్చి 1న ఇంగ్లీషు- 1, 2న ఇంగ్లీషు- 2, 4న మ్యాథమెటిక్స్-ఏ, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్ - 1, 5న మ్యాథమెటిక్స్-ఏ, జువాలజీ, పొలిటికల్ సైన్స్ పేపర్ - 2, 6న మ్యాథమెటిక్స్-బీ, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్ - 1, 7న మ్యాథమెటిక్స్-బీ, జువాలజీ, పొలిటికల్ సైన్స్ పేపర్ - 2, 11న ఫిజిక్స్, ఎకనామిక్స్ పేపర్-1, 12న ఫిజిక్స్, ఎకనామిక్స్ పేపర్ - 2, 13న కెమిస్ట్రీ, కామర్స్ పేపర్- 1, 14న కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-2 పరీక్షలు నిర్వహిస్తారు.

పరీక్షా కేంద్రాలు ఇవే...

జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళశాల- జనగామ, ప్రభుత్వ జూనియర్ కళాశాల- జనగామ, ప్రభుత్వ జూనియర్ కళాశాల-స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల-నర్మెట, ప్రభుత్వ జూనియర్ కళాశాల - దేవరుప్పుల, ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడకండ్ల, ప్రభుత్వ జూనియర్ కళాశాల జఫర్‌గఢ్, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం - జనగామ, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం - పల్లగుట్ట, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ - పాలకుర్తి, మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్- నమిలిగొండ, శ్రీగాయత్రి జూనియర్ కళాశాల- జనగామ, ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల- జనగామ, తేజస్వి జూనియర్ కళాశాల - జనగామ, ప్రెస్టన్ జూనియర్ కళాశాల - జనగామ, ఏబీవీ జూనియర్ కళాశాల ఏ, బీ సెంటర్లు - జనగామ, తెలంగాణ మైనారిటీ స్కూల్ - జనగామ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

జిల్లాలో 9141 మంది విద్యార్థులు...

ఇంటర్ మొదటి ఏడాది 4360 మంది విద్యార్థులు, రెండవ ఏడాది 4781 మందితో మొత్తం 9141 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పర్యవేక్షకులను, ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించారు. పరీక్షల కోసం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచాలని అధికారులను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ చంద్రమౌళి, ఆర్టీసీ డీఎం జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షపై సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

ఎయిర్‌పోర్ట్ స్థాయిలో కాజీపేట రైల్వేస్టేషన్ అభివృద్ధి

రూ.20కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం..

దక్షిణ మధ్య రైల్వే జీఎం అనిల్‌కుమార్ జైన్

రైల్వే పాలిక్లినిక్ అప్‌గ్రేడ్ ఆస్పత్రికి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న రైల్వే జీఎం అనిల్‌కుమార్ జైన్



ఆస్పత్రి శిలాఫలకాన్ని శంకుస్థాపన చేస్తున్న జీఎం

కాజీపేట, జనవరి 24: కాజీపేట రైల్వేస్టేషన్‌ను ఎయిర్‌పోర్టు స్థాయిలో అభివృద్ధి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్‌కుమా ర్ జైన్ తెలిపారు. కాజీపేటలో బుధవారం రైల్వే పాలీక్లినిక్ అప్‌గ్రేడెడ్ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే ఆస్పత్రిలో ఐదు వేల మంది రైల్వే కార్మికులు, ఐదువేల మంది రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలతో సహా సుమారు ఇరవై వేల మంది వైద్య సేవలు వినియోగించుకుంటున్నార న్నారు. అందుకోసం పాత భవనం తోపాటు నూతనంగా నిర్మించిన అప్‌గ్రేడ్ ఆస్పత్రి భవనం ప్రారంభించామన్నారు. ఈ ఆస్పత్రిలో మహిళలకు, పురుషులకు ప్రత్యేక వార్డులతోపాటు ఇతర అధునాతన మెడికల్ యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా రైల్వే రిటైర్డ్ ఉద్యోగులకు కంటికి సంబంధించిన సమస్యలు రావడంతో ప్రత్యేక కంటి వైద్యులను ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు మరో ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేసే విషయం చర్చిస్తున్నామన్నారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధికి గతంలో కేటాయించిన ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామని జీఎం పేర్కొన్నారు. మరో రూ.20కోట్లు నిధులు కేటాయించి ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు, ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి తదితర పనులు చేపడుతున్నామన్నారు. కాజీపేట, కాజీపేట టౌన్‌స్టేషన్ మీదుగా ప్రత్యేక రైళ్లు నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నామన్నారు. అనంతరం పిట్‌లైన్‌లను, లోకోపైలెట్‌ల కార్యాలయాలను తనిఖీలు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. జీఎం వెంట డీఆర్ఎం భరతేశ్ కుమార్ జైన్, ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ సీకే వెంకటేశ్వర్లు, సీఎంఎస్ అనురాధరెడ్డి, సీనియర్ డీఎం టీఆర్డీ వాసిమ్‌పాషా, డీపీఎం సురేశ్‌రెడ్డి, అన్ని వింగ్‌ల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించండి..

రైల్వే కార్మికులకు ప్రత్యేక కంటి వైద్యుడిని ఏర్పాటు చేయాలని, సబ్ డివిజన్ స్థాయిలో ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ సౌకర్యం కల్పించాలని, రైల్వే జీఎంను కలిసి కార్మిక నాయకులు విన్నవించారు. రైల్వే జీఎంను కలిసిన వారిలో మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, నాయకులు సదానందం, సీసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస యాదవ్, జానీ, అక్బర్ తదితరులు ఉన్నా రు. కాగా, జీఎం అనిల్‌కుమార్ జైన్ బుధవారం కాజీపేట పర్యటన సమాచారాన్ని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రొటోకాల్ అధికారులు సమాచారం ఇవ్వకపోవడం సరికాదని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్డీ అంకూస్ విమర్శించారు.



నూతనంగా ప్రారంభమైన రైల్వే ఆస్పత్రి

మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో.. 8లో
రూ.40 లక్షల గంజాయి పట్టివేత

ఏనుమాముల మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి

తేజ రకానికి క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.20,200



ఏనుమాముల మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన మిర్చి బస్తాలు

వరంగల్‌టౌన్, జనవరి 24: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బుధవారం ఎర్ర బంగారం(మిర్చి)తో ఎరుపెక్కింది. సుమారు 40వేల మిర్చి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. ఈ సీజన్‌లో ఇంత పెద్ద ఎత్తున అమ్మకానికి రావడం ఇదే ప్రథమం. మార్కెట్‌లో మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠ ధరలు ఇలా ఉన్నాయి. తేజ రకం మిర్చికి రూ.20.200 గరిష్ఠ ధర పలికింది. అలాగే 341 మిర్చి రకానికి రూ.16.800, వండర్‌హాట్‌కు రూ.19వేలు, 5531 రకం మిర్చికి రూ.14వేల ధరలు పలికాయి. కాగా, మంగళవారంతో పోలిస్తే తేజ రకం మిర్చికి క్వింటాల్‌కు రూ.200 తగ్గింది. అదే విధంగా పత్తికి క్వింటాల్‌కు రూ.6,605 పలికింది. మక్కలు రూ.2,440, పచ్చి పల్లికాయ రూ.5వేలు, సూక పల్లికాయకు రూ.6,810 ధర పలికింది.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పింకేశ్‌కుమార్

జనగామ టౌన్, జనవరి 24: బాలికలు అన్ని రంగాల్లో అత్యున్నత స్థాయికి ఎదగాలని అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జనగామలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలికా విద్యను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో బాలబాలికలు సమానమని, తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలని కోరారు. బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించాలన్నారు. అంతకు ముందు ఆయన వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన బాలికలను సన్మానించారు. బేటి బచావో బేటి పడావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్లు కవిత, శ్రీలత, డీఈవో రాము, డీఐఈవో వినోద్‌కుమార్, బాలికల అభివృద్ధి అధికారి గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

ఎమ్మెల్యే కడియం



చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 24: తెలంగాణ సాయుధ పోరట వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పండుగా వాతావరణంలో నిర్వహించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం హన్మకొండలోని ఆయన నివాసంలో తాటికొండ గ్రామంలో ఈ నెల 26వ తేదిన చేబట్టనున్న ఐలమ్మ విగ్రహావిష్కరణ ఉత్సవాల కరపత్రాలను కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలకు వివిధ సంఘాల నాయకులు తరలివస్తున్నందున అదే తరహాలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఐలమ్మ లాంటి వీర వనిత ప్రతీ ఒక్కరికి అదర్శనీయమన్నారు. ఐలమ్మ ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం మండల కన్వీనర్ అక్కెనపల్లి అంజయ్య, అక్కెనపల్లి సత్తయ్య, వెంకటయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జాతర నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 24: వచ్చే నెల 21 నుంచి 24వ తేది వరకు జరిగే తాటికొండ-జిట్టెగూడెం సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయనున్నట్లు జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి తెలిపారు. బుధవారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఇమ్మాన్యుయల్ రాజు, జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్ గౌడ్‌తో కలిసి సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాతరలో చేబట్టే అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా జాతరకు వచ్చే భక్తులు రెట్టింపు అవుతున్నారన్నారు. గత జాతరకు 40వేల మంది భక్తులు వచ్చారని, అంతకు రెట్టింపుగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి అదనంగా నిధులు తీసుకువచ్చి శాశ్వత నిర్మాణ పనులు చేసేలా అధికారులకు నివేదికలు పంపించామన్నారు. నిధులు మంజూరీ కాగానే పనులను ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే జాతరకు భక్తులు వచ్చి ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నందున అందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, పార్టీ మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి, మార్క శ్రీనివాస్, కాసాని బొందయ్య, ఎంపీటీసీ దయాకర్, చల్లా తిరుపతి, నాగయ్య, సుమన్‌నాయక్, సంపత్, పాలకుర్తి శ్రీనివాస్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్న మారపాక రవి, వైస్ ఎంపీపీ, చైర్మన్

జోరుగా ముందస్తు మొక్కులు

మేడారంలో భక్తుల రద్దీ

మేడారం, జనవరి 24 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం కోలాహలంగా మారింది. వనదేవతలు సమక్క, సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. లక్షల మందికి పైగా తల్లులను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ ఈవో రాజేంద్రం తెలిపారు. మహాజాతర ఫిబ్రవరి 21 నుంచి జరగనున్న నేపథ్యంలో భక్తులు వనదేవతలను ముందస్తుగా దర్శించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించారు. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్నారు. సమ్మక్క, సారలమ్మల నామాలను స్మరించుకుంటూ గద్దెలకు చేరుకున్నారు. పూలు, పండ్లు, పసుపు, కుంకుమ కొబ్బరికాయలు బంగారం(బెల్లం), చీరెలు, సారెలు సమర్పించుకున్నారు. కోరికలు తీరాలని తల్లులను వేడుకున్నారు. అనంతరం మేడారం పరిసరాల్లో వసతి గృహాల్లో, చెట్ల కింద విడిది చేసి వంటలు చేసుకున్నారు. బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలు చేసి రోజంతా గడిపారు. సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు.

దర్శించుకున్న ఎన్నికల సంఘం కమిషనర్

మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గద్దెలకు చేరుకున్న కమిషనర్ వనదేవతలకు పూలు, పండ్లు, పసుపు కుంకుమ, కొబ్బరికాయలు, బెల్లం సమర్పించారు. పూజారుల నుంచి అమ్మవార్ల ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను పూజారులు కండువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ, తాడ్వాయి తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మేడారంలో వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

ఎంపీగా మళ్లీ బరిలో ఉంటా..

విజయం సాధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేని లోటు తీరుస్తా..

రూ.3268కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశా..

వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్



సమావేశంలో మాట్లాడుతున్న పసునూరి దయాకర్

హనుమకొండ టౌన్, జనవరి 24: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా మరోసారి బరిలో నిలుస్తానని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ స్పష్టం చేశారు. అన్నా.. అంటే నేనున్నా.. అంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని, బీఆర్ఎస్ అధిష్ఠానం తనకు అవకాశం ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండలోని హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దయాకర్ మాట్లాడారు.

రెండుసార్లు వరంగల్ నుంచి ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన తాను.. రూ.3268కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానన్నారు. విభజన చట్టంలోని హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చానని పేర్కొన్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి, వరంగల్‌కు హృదయ్, అమృత్, స్మార్ట్‌సిటీ లాంటి పథకాలు రావడానికి తనవంతు సహకారం అందించానని దయాకర్ వివరించారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజల సహకారం భవిష్యత్‌లో కూడా ఉండాలని కోరారు. బీఆర్ఎస్ అధిష్ఠానం మరోసారి అవకాశం ఇస్తే వరంగల్ నుంచి విజయం సాధించి ఎమ్మెల్యేలు లేని లోటు తీరుస్తానని తెలిపారు.

పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఉండటంతో తాను బయటికి రాలేకపోయానని తెలిపారు. ప్రజల సమస్యలు వారు పరిష్కరించేవారని, తనస్థాయిలో చేయదగిన పనులు చేసేవాడినని చెప్పారు. తనకు డబ్బుమీద వ్యామోహం లేదని, ఎక్కడ కూడా పైసా అవినీతికి పాల్పడలేదన్నారు. అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చే క్రమంలో కూడా కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకోలేదన్నారు. పలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో నేతలు రాజ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తికి అరుదైన గౌరవం

- తెలంగాణ శకటంలో వీరనారి ఐలమ్మ విగ్రహం
- హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు

పాలకుర్తి, జనవరి 24 : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నడుం భిగించి విస్నూరు దేశ్‌ముఖ్‌పై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మకు అరుదైన గౌరవం దక్కింది. న్యూ ఢిల్లీలో ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకల్లో తెలంగాణా శకటం ప్రదర్శనకు చోటు దక్కగా, దానిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహంతో శకటం ప్రదర్శించనున్నారు. 2015, 2020 సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరమే తెలంగాణా శకటానికి అవకాశం దక్కగా ఈ ఏడాదితో పాటు వచ్చే మరో రెండేళ్ల పాటు కూడా ఐలమ్మ విగ్రహంతో కూడిన తెలంగాణ శకటం ప్రదర్శనకు అనుమతి లభించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణలో పాఠశాల విద్యలో ఐలమ్మ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చారు. భావి తరాలకు ఐలమ్మ చరిత్ర తెలిసేలా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర శకటంలో వీరనారి ప్రతిమను ఉంచడం పట్ల పాలకుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కులవృత్తులకు కేంద్రం రుణాలు

జనగామ టౌన్, జనవరి 24: వివిధ కులవృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం రుణాలు ఇవ్వనుందని, ఈ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ బుధవారం ప్రకటించారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అవసలి, కంసాలి తదితర కులవృత్తులను ప్రోత్సాహించేందుకు మొదటి విడతలో రూ.లక్ష, రెండో విడతలో రూ.2 లక్షల రుణసదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రుణాలను తిరిగి ఈఎంఐ పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు డిజిటల్ సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 83283 77552, 96661 00144 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆలేటి ఎల్లవ్వ హుండీ ఆదాయం రూ. 2.06 లక్షలు

పాలకుర్తి, జనవరి 24 : ఈ నెల 15, 16 తేదిల్లో జరిగిన ఆలేటి ఎల్లవ్వ తల్లి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించగా రూ. 2 లక్షల 6 వేలు 14 లభించినట్లు బమ్మెర గ్రామ సర్పంచు జల్లం నాగభూషణం తెలిపారు. మండలంలోని బమ్మెర, అయ్యంగారిపల్లి గ్రామాల శివారులో రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో భక్తులు ఎల్లవ్వ తల్లికి హుండీలో వేసిన కానుకలను గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామస్తులు, యువకులు హుండీ ఆదాయాన్ని లక్కించగా రూ. 2లక్షల 6వేలు 14 రాగా, పట్నాల ద్వారా రూ. 59 వేలు, పుట్టు వెంట్రుకల ద్వారా రూ. 6500 ఆదాయం లభించినట్లు సర్పంచు నాగభూషణం తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వైస్ ఎంపీపీ దార శారద శంకరయ్య, రాపాక సత్యానారాయణ, బత్తిని గోపాల్, మాడరాజు యాకయ్య, మాన్యపు భుజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ జూనియర్ లైన్‌మెన్ పరీక్ష తేదీలు ఖరారు

నయీంనగర్, జనవరి 24: టీఎస్ఎన్పీడీసీఎల్ పరిధి ఉమ్మడి వరంగల్ ఆపరేషన్ సర్కిల్‌లో జూనియర్ లైన్‌మెన్ నియామకం నోటిఫికేషన్ 2018వ సంవత్సరం జనవరి నెలలో విడుదలైంది. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు 2024 ఫిబ్రవరి 1, 2వ తేదీలలో జూనియర్ లైన్‌మెన్ అర్హులైన అభ్యర్థులకు విద్యుత్ స్తంభం ఎక్కే పరీక్ష, విద్య అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉదయం 9గంటలకు ములుగురోడ్‌లోని నార్త్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పీటీఐ)కి విధిగా హాజరుకాగలరని టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కే. వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యక్తిని బెదిరించి గొలుసు, సెల్ అపహరణ

నయీంనగర్, జనవరి 24: సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలసముద్రానికి చెందిన డేగల అంజనేయ ప్రసాద్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించి అతడి నుంచి బంగారు గొలుసు, మొబైల్‌ను సోమవారం సాయంత్రం అపహరించారు. సుబేదారి సీఐ మహ్మద్ అబ్దుల్ షూకూర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ బాలసముద్రం ప్రాంతానికి చెందిన డేగల అంజనేయ ప్రసాద్(55) అనే వ్యక్తి హనుమకొండ కిషన్‌పుర లోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తాడు. ఈ క్రమంలో అంజనేయప్రసాద్ తన పని మీద ఖమ్మం వెళ్లి తిరిగి సోమవారం సాయంత్రం సుమారు 4గంటల ప్రాంతంలో హనుమకొండ బస్టాండ్‌కు వచ్చాడు. బాధితుడు తన ఇంటికి వెళ్లాలని ఆటోకోసం చూస్తుండగా ఆటో దొరకకపోవడంతో నడుచుకుంటూ ఏషియన్‌మాల్ మీదుగా వెళుతుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వెనుక నుంచి వచ్చి కత్తితో బెదిరించి తన మెడలో ఉన్న రూ.60,000 విలువ గల బంగారు గొలుసు, రూ.12,000 విలువ గల రెడ్‌మీ సెల్‌ను అపహరించినట్లు సీఐ తెలిపారు. బాధితుడు అంజనేయప్రసాద్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ షూకూర్ తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభాపాఠవ పరీక్ష

హనుమకొండ రూరల్, జనవరి 24: తెలంగాణ విద్యాశాఖ, సాంఘిక శాస్త్రఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాంఘికశాస్త్రంలో ప్రతిభా పాఠవ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 30వ తేదీలోపు పరీక్ష నిర్వహించి ప్రతీ పాఠశాల నుంచి ఎంపికైన ఇద్దరు విద్యార్థుల వివరాలను పరీక్ష నిర్వాహకులు సోషల్‌ఫోరం బాధ్యులకు అందజేయాలన్నారు. ఈ పోటీలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషులో, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ మధ్యమంలో మాత్రమే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షనిర్వహణకు సంబంధించి వివరాల కోసం జిల్లా సోషల్ ఫోరం బాధ్యులు అలిగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి 98498 34110, సతీష్ ప్రకాష్ 97001 04075 సెల్‌నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GLOBAL CINEMAS LLP

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



జివిఎమ్ - మదీనగూడ 10.40AM
నెక్సస్ సత్య - కవాడిగూడ 1.25PM
జిఎస్ఆర్ మాల్ - కూకట్‌పల్లి 11.45AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - నరసాపూర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల




జివిఎమ్ - మదీనగూడ 1.40PM
నెక్సస్ సత్య - కవాడిగూడ 4.50PM
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
NTR CINEMAS - 9030161717

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
GANESH BHARI 9296509333

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

WATCH AND ENJOY
PAID PREMIER SHOWS TODAY AT



ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,10.40
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 9.45pm
ఇంద్ర/నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.15pm
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం




సప్తగిరి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | సంధ్య 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

SANKRANTI KING విజయవంతమైన 2వ వారం


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఉకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	శ్రీరత్న శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	శ్రీరత్న సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	శ్రీరత్న సినిమాస్ - చందానగర్
ఆత్రేయమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్2 సోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం


సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఉకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	శ్రీరత్న శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	శ్రీరత్న సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	శ్రీరత్న సినిమాస్ - చందానగర్
ఆత్రేయమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్2 సోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

'రెవెన్యూ' వద్ద ఆ భూమి రికార్డుల్లేవ్!

- హైదరాబాద్-శ్రీశైలం హైవే భూమి వివరాలివ్వాలని ఎన్‌హెచ్‌ఏఐకు వినతి
- 'రహదారికీ రైతుబంధు'పై విస్తృత చర్చ
- 'ఆంధ్రజ్యోతి' కథనంపై అధికారుల ఆరా

ఆమనగల్లు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): 'రహదారికీ రైతుబంధు' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం సర్వత్రా చర్చనీయాంశమైంది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నిర్మించిన భూమికి ప్రభుత్వం ఏళ్లుగా రైతుబంధు సొమ్ము ఇస్తూ వచ్చిన వైనాన్ని 'ఆంధ్రజ్యోతి' బయటపెట్టింది. అయితే రోడ్డు నిర్మించిన భూమికి సంబంధించి రెవెన్యూ అధికారుల వద్ద సరైన రికార్డులు లేనట్లు సమాచారం. దాంతో ఆ రికార్డులు అందజేయాలని రెవెన్యూ అధికారులు.. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులను కోరినట్లు తెలిసింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో ఈ సమస్య వెలుగుచూసింది. రోడ్డు కోసం పట్టా భూములను సేకరించినా దానికి అనుగుణంగా రికార్డుల్లో మార్పు చేయలేదు. గత ప్రభుత్వ లోపాల వల్ల ఈ భూమికి రైతుబంధు సహాయం అందుతుండడమే కాక మరో సమస్య కూడా తలెత్తుతోంది. భూముల ధరలకు రెక్కలు వస్తుండడంతో చాలామంది రైతులు జాతీయ రహదారి ఉన్న భూమిని కూడా ధరణి రికార్డుల ఆధారంగా విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఇదే జరిగితే పెద్దఎత్తున వివాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు. ఇటీవల కడ్తాల- మైసిగండి మధ్య రోడ్డు నిర్మాణం జరిగిన 1.20 ఎకరాల భూమి.. ధరణి పాస్ పుస్తకంలో కూడా ఉండడంతో రూ.5 కోట్లకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దాన్ని వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయకుండా బ్లాక్‌లిస్టులో పెట్టాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు అందింది.


హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి

కాగా, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను రికార్డులు అడగడంతో పాటు రోడ్డు ఉన్న సర్వే నంబరు భూములను పరిశీలించి సంబంధిత రైతుల రికార్డుల నుంచి ఆ భూమిని తొలగించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇటు ప్రభుత్వం ఈ విషయమై ఉన్నతస్థాయి విచారణ జరిపిస్తే అనేక విషయాలు వెలుగుచూసే అవకాశం ఉందన్న అభిప్రాయం స్థానిక ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ఆమనగల్లుకు చెందిన ఓ రైతు ఇటీవల స్థానిక తహసీల్దార్‌కు, కడ్తాల్‌కు చెందిన మరో రైతు ప్రజావాణిలో సీఎం రేవంత్ రెడ్డికి ఇదే విషయమై ఫిర్యాదు చేశారు.

కేసీఆర్‌ను సీఎం చేద్దాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు ఓటేసినవారు బాధపడుతున్నారు
- ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిలింది చిన్న దెబ్బే
- తప్పుడు హామీలతో ప్రజల్ని నమ్మించిన రేవంత్
- ప్రభుత్వాన్ని చెప్పుతో కొడతారో.. ఓటుతో కొడతారో రైతులు ఆలోచించాలి
- ఎన్నికల్లో సోషల్ మీడియా కీలకం: కేటీఆర్


సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

కరీంనగర్ టౌన్, జనవరి 24: తొందర్లోనే కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు కూడా అనుకోలేదని, అందుకే బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీగా ఇస్తామంటూ అమలుకు నోచుకోని హామీలు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేసిన వారంతా ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహించిన పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బాధాకరమేమీ కాదని, చాలా చిన్నదెబ్బ మాత్రమే తగిలిందన్నారు. "ప్రజలు మనల్ని ఛీకొట్టలేదు. 39 స్థానాల్లో గెలిచాం. మరో 14 స్వల్ప తేడాతో ఓడాం. ఆ 14 స్థానాల్లో ఇతర పార్టీలు గతంలో రెండు, మూడు, నాలుగుసార్లు వరుసగా పోటీచేసి.. ఒక్కసారైనా గెలిపించాలంటూ ఏడవడంతో ప్రజలు భావోద్వేగాలతో వారికి ఓటేశారు. ఇందులో ఆరేడు స్థానాలు బీఆర్ఎస్ గెలిస్తే ఎలా ఉండేది? 1.85 శాతం ఓట్ల తేడాతోనే అధికారం కోల్పోయాం" అని కేటీఆర్ అన్నారు. ప్రజల తీర్పును అవమానపరిచే విధంగా మాట్లాడవద్దని పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. "కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని 7అసెంబ్లీ సెగ్మెంట్లలో కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్‌లో గెలిచాం. మిగిలిన నాలుగింటిలో వారు సానుభూతితోనే గెలుపొందారు. అయినా మనకంటే వారికి కేవలం ఐదారు వేల ఓట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. ఈ ఏడుపు, సానుభూతి ఎప్పటికీ ఉండదు" అని వ్యాఖ్యానించారు.

420 హామీలతో ప్రజలను నమ్మించారు..

ఎన్నికల్లో తప్పుడు హామీలతో రేవంత్‌రెడ్డి ప్రజలను నమ్మించారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే కాకుండా.. మేనిఫెస్టోలో పేర్కొన్నవన్నీ కలిపి 420 హామీలు ఇచ్చారని, వాటిని ప్రజలకు వివరించి అమలయ్యే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుంటే రోడ్డుపై బట్టలూడదీసి ప్రభుత్వాన్ని నగ్నంగా నిలబెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాను పదునుగా వాడుకొని నరేంద్రమోదీ ప్రధాన మంత్రి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పారు. రైతు భరోసా ఇచ్చామంటూ రేవంత్‌రెడ్డి దావో‌స్‌లో పచ్చి అబద్ధం చెప్పారని, రైతుబంధు పేరు మార్చారే తప్ప.. డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొడతామంటూ మంత్రి కోమటిరెడ్డి చేసిన వాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. రైతు భరోసా రాని70 లక్షల మంది రైతులు ఈ ప్రభుత్వాన్ని చెప్పుతో కొడతారో, ఓట్లతో కొడతారో ఆలోచించుకోవాలన్నారు. క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. మార్పు కావాలని ఓట్లు వేసిన 6.5 లక్షల ఆటో కార్మికుల కుటుంబాల కొంప కొల్లేరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వారికి ఏ అవకాశమచ్చినా కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బస్సుల సంఖ్యను పెంచకుండా, బస్సుల కండిషన్ ఎలా ఉందో తెలుసుకోకుండా అనాలోచితంగా మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో బస్సుల్లో వారు కొట్టుకుంటున్నారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కోటి 57 లక్షల మంది మహిళలకు నెలకు 2,500 ఇవ్వకుంటే తాట తీయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తాము ఆ హామీ ఇవ్వలేదని భట్టివిక్రమార్క అన్నారని చెప్పారు.

మతం, దేవుళ్లతో బీజేపీ రాజకీయం..

బీజేపీ ఎంపీలు మతం, దేవుళ్లతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. నిత్యం మతం, ధర్మం అంటూ రెచ్చగొడుతూ కరీంనగర్‌లో గెలిచిన బండి సంజయ్ అట్టర్ ఫ్లాప్ ఎంపీ అని విమర్శించారు. వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట రామాలయానికి మోదీ నుంచి ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. ఐదేళ్లలో సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నలుగురు ఎంపీలను ఓడించింది బీఆర్ఎస్ కాదా? రెండు పార్టీలు ఒకటైతే కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోయేవారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోదీ, అదానీ ఒకటేనంటూ రేవంత్, రాహుల్ గాంధీ ప్రచారం చేశారని, ఇప్పుడు ఆయనతోనే ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌లో మోదీ, అదానీ తరువాత.. రేవంత్ మూడో ఇంజన్‌గా మారారన్నారు. కేసీఆర్ సర్కారు పదేళ్లు అదానీని రాష్ట్రంలో అడుగుపెట్టనీయలేదని, అమిత్‌షా, మోదీ సూచనతోనే అదానీతో రేవంత్ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర సంస్థలను అదానీకి కట్టబెడతారన్నారు.


మీడియాతో ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి

విపక్ష ఎమ్మెల్యేలు సీఎంను కలవకూడదా?

- రేవంత్ తెలంగాణ రాష్ట్రానికి సీఎం కాదా?
- సమస్యల పరిష్కారం కోసమే కలిశాం
- పార్టీని వీడేది లేదు.. ప్రతిపక్షంలోనే ఉంటాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత, ప్రభాకర్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి):"కాంగ్రెస్ పార్టీకే.. రేవంత్ ముఖ్యమంత్రా? తెలంగాణకు కాదా? నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష నేతలు సీఎంను కలవకూడదా?" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కె.మాణిక్‌రావు ప్రశ్నించారు. తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. రెండ్రోజుల క్రితం ఈ నలుగురు ఎమ్మెల్యేలూ సీఎం రేవంత్‌ను కలవడంతో వారు పార్టీ మారుతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో వారు బుధవారం మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగానే కలిశామని, ప్రజాసమస్యలను చర్చించడంతోపాటు సెక్యూరిటీ, ప్రొటోకాల్ సమస్యలపై కూడా మాట్లాడామన్నారు. ప్రతిపక్షంలో ఉంటే సీఎంను, మంత్రులను కలవకూడదా? ప్రధాని మోదీని, కేంద్రమంత్రులను సీఎం రేవంత్ కలవడం లేదా అని ప్రశ్నించారు. తమ నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి అంశాల్లో సహకరించాలని సీఎంను కోరామన్నారు. కాంగ్రెస్ లోకి వెళ్లాల్సిన అవసరం తమకు ఏముందని వారు ప్రశ్నించారు. సీఎంను మాత్రమే కాదని, సమస్యల పరిష్కారం కోసం మంత్రులనూ కలుస్తూనే ఉంటామన్నారు. తమపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆపాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ మారే ప్రసక్తే లేదని.. ప్రతిపక్షంలోనే ఉండి పోరాడతామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్సే మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని అన్నారు.

రాహుల్ ప్రజల్లోకి వెళ్తుంటే బీజేపీకి ఎందుకంత భయం?

- గుడికి వెళ్లడానికీ అసోం సీఎం అనుమతి కావాలా?
- అప్పట్లో బతుకమ్మ పేరుతో కవిత మాదిరిగానే ఇప్పుడు రామాలయం పేరుతో మోదీ సినిమా చూపిస్తున్నారు..
- అయోధ్య గుడికి కారకుడైన అడ్వాణీని సన్మానించారా?: జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): "రాహుల్‌గాంధీ ప్రజల్లోకి వెళుతుంటే.. బీజేపీకి ఎందుకంత భయం? రాహుల్ గాంధీ గుడికి పోవద్దా? అందుకు అసోం సీఎం అనుమతి తీసుకోవాలా?" అంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ప్రశ్నించారు. అసోం ప్రజలకు ఇబ్బంది లేకుండా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగుతోందని, అయితే ప్రధాని మోదీ దగ్గర మెప్పు కోసమే పాదయాత్రను అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అడ్డుకున్నారని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని యాత్ర చేయకుండా అడ్డుకునే కుట్రను బీజేపీ చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. మోదీ పాలనలో న్యాయమైన పాలన జరగట్లేదని, ధరల పెరుగుదలకూ అడ్డూ అదుపూ లేకుండా పోతోందని విమర్శించారు. దీనిపై ప్రజలను సంఘటితం చేసే పనిలో భాగంగా రాహుల్‌గాంధీ 'న్యాయ్ యాత్ర'ను చేపట్టారని, అసోంలో రాహుల్ యాత్రను బీజేపీ వాళ్లు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అసోం ప్రభుత్వం అక్కడ శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తోందని ఆరోపించారు. నిన్న మొన్నటిదాకా బతుమ్మ పండుగే లేనట్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ పేరుతో సినిమా చూపించిందని, ఇప్పుడు ప్రధాని మోదీ.. రామాలయం పేరుతో సినిమా చూపిస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు ఈ మధ్యనే కళ్లు తెరిచి.. రాములవారిని మొక్కాలని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. "రాములవారు పుట్టిన తర్వాత బీజేపీ పుట్టిందా? బీజేపీ పుట్టిన తర్వాత దేవుడు పుట్టాడా? ఆ పార్టీ పుట్టి కేవలం 40 ఏళ్లు అవుతుంది. సీతమ్మ, రాములవారు పుట్టి నాలుగు యుగాలవుతోంది. ప్రధాని మోదీ, ఇక్కడి బీజేపీ నేతలు సీతారాముల కల్యాణం చేస్తారో లేదో తెలియదు నేను. మాత్రం ప్రతియేటా చేస్తాను" అని వ్యాఖ్యానించారు. అయోధ్య గుడికి అసలు కారకుడు బీజేపీ సీనియర్ నేత అడ్వాణీ అని, ఆయన దేశమంతా తిరిగి అయోధ్యలో రామాలయం కట్టాలని ప్రచారం చేశారని చెప్పారు. అలాంటి అడ్వాణీని కనీసం సన్మానించారా? అంటూ బీజేపీ నేతలను నిలదీశారు. సొంత పార్టీ నేత అడ్వానీ త్యాగమే గుర్తించని బీజేపీ.. కాంగ్రెస్ పార్టీ నేతల త్యాగం గుర్తిస్తుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను ఎందుకు కలిశారో తనకు తెలియదు కానీ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎంను ఎమ్మెల్యేలు కలవాలంటే కుదిరేది కాదన్నారు. గత తొమ్మిదేళ్లలో దక్కని అవకాశాన్ని సీఎం రేవంత్ 2 నెలల్లోనే కల్పించారన్నారు. గత తొమ్మిదేళ్లుగా చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.



గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

ఈసీ ఆదేశాలతో వేటు పడిన ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

- అమోయ్‌కుమార్, సుశీల్‌కుమార్, శ్రీధర్‌లకు బాధ్యతలు..

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో వేటు పడిన ఐఏఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పోస్టింగులు ఇచ్చింది. ఈమేరకు సీఎస్ శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. వేటు పడిన అధికారులకు అప్రాధాన్య పోస్టింగులు ఇవ్వడం గమనార్హం. అలాగే సుదీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థ సీఎండీగా పని చేసి, ఇటీవల బదిలీ అయి వెయిటింగ్‌లో ఉన్న ఎన్.శ్రీధర్‌కు కూడా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆయన్ను షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు చూస్తున్న సాగునీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. ఈసీ ఆదేశాలతో పోస్టింగులు కోల్పోయి, వెయిటింగ్‌లో ఉన్న డి.అమోయ్‌కుమార్‌ను పశు సంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీగా, టి.వినయ్‌కృష్ణారెడ్డిని వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా, ఎస్.హరీశ్‌ను రవాణా, రోడ్లు-భవనాల శాఖ జాయింట్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది. గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్న పి.కాత్యాయనిదేవిని బదిలీ చేసి తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(టీఎస్ఐఆర్‌డీ) సీఈఓగా నియమించింది. ఈ పోస్టు అదనపు బాధ్యతలు చూస్తున్న పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాను రిలీవ్ చేసింది. అలాగే వెయిటింగ్‌లో ఉన్న నాన్-కేడర్ అధికారి సుశీల్‌కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమించింది.

మే నెలలో ఎంసెట్.. నేడు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వచ్చే మే నెలలో ఎంసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ గురువారం విడుదలకానుంది. ఎంసెట్‌తోపాటు రాష్ట్రంలో నిర్వహించే ఇతర ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను కూడా ఇదే రోజున అధికారులు విడుదల చేయనున్నారు. ఈ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఆమోదం తెలిపారు. ఎంసెట్‌తోపాటు లాసెట్, ఐసెట్, ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షలను నిర్వహించాల్సి ఉంది. ఈ సెట్ల షెడ్యూల్‌ను ముందుగానే విడుదల చేస్తే అందుకనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావడానికి అవకాశముంటుంది. అధికారులు కూడా ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకునే వీలుంటుంది. ఈ నేపథ్యంలో ఆయా సెట్లను నిర్వహించే కమిటీలు, కన్వీనర్లను కూడా ప్రకటించనున్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామక ఫైల్‌ను

సత్వరం ఆమోదించండి

తమిళిసైతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌తో భేటీ అయ్యారు. ప్రభుత్వం తరఫున నిర్వహించే గణతంత్ర దినోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆమెను ఆహ్వానించారు. గవర్నర్‌తో 20 నిమిషాలపాటు ప్రత్యేకంగా సాగిన సమావేశంలో.. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నియామకం, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లపై చర్చించినట్టు సమాచారం. టీఎస్‌పీఎస్సీకి చైర్మన్‌ను నియమించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్న ప్రభుత్వం.. రెండు రోజుల క్రితమే దానికి సంబంధించిన ఫైల్‌ను పంపింది. దానికి సత్వరం ఆమోదం తెలపాలని సీఎం, డిప్యూటీ సీఎం ఈ భేటీలో గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే సభ్యులకు సంబంధించిన జాబితాను కూడా పంపిస్తామని చెప్పినట్టు సమాచారం. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నందున ఈ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు వారు గవర్నర్‌కు వివరించారు. తమిళిసై కూడా దీనికి సంబంధించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నట్టు విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి. ఇక గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయానికి వస్తే.. గత ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించగా, వారిని నామినేట్ చేయడానికి తమిళిసై నిరాకరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ కోటాలో నియమితులయ్యేవారు సాహిత్యం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సమాజ సేవ వంటి రంగాల్లో నిష్ణాతులై ఉండాలి. ఈ అర్హతలు లేవంటూ దాసోజు, కుర్ర పేర్లను గవర్నర్ తిరస్కరించారు. ఈ నేపథ్యంలో.. రేవంత్ సర్కారు ఆ కోటా కింద ఇద్దరి పేర్లను ప్రతిపాదిస్తూ ఫైల్‌ను గవర్నర్‌కు పంపాలని భావించింది. అయితే ఈలోగా దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ కోర్టుకు వెళ్లారు. తమ పేర్లను తిరస్కరించడం చట్టవిరుద్ధమని.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా తమను నామినేట్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వారు కోర్టును కోరారు. దీంతో.. ఈ విషయం కోర్టులో ఉన్నందున తాను నిర్ణయం తీసుకోలేనని రేవంత్ సర్కారుకు గవర్నర్ స్పష్టం చేశారు. తాజాగా బుధవారం ఈ కేసును అడ్మిట్ చేసుకున్న న్యాయస్థానం.. ఎమ్మెల్సీలుగా కొత్త ప్రభుత్వం ప్రతిపాదించినవారిని గవర్నర్ నామినేట్ చేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించింది. కాబట్టి ఈ ప్రక్రియపై ముందుకు వెళ్లొచ్చనే అభిప్రాయంలో ఉన్న ప్రభుత్వం.. ఆ విషయాన్ని గవర్నర్‌కు తెలిపింది. తాము ఈ కోటాకు అర్హులైన వ్యక్తులనే సిఫారసు చేస్తామని రేవంత్, భట్టి బుధవారం భేటీలో తమిళిసైకి వివరించగా.. దీనిపై న్యాయసలహా తీసుకుంటానని ఆమె చెప్పినట్టు తెలిసింది. ఫిబ్రవరి 2వ వారంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించే ఉద్దేశంతో ఉన్న నేపథ్యంలో రేవంత్, భట్టి ఆ విషయాన్ని కూడా గవర్నర్ వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. కాగా.. గత కేసీఆర్ సర్కారు తీరుకు భిన్నంగా గణతంత్ర దినోత్సవాలకు గవర్నర్‌ను నేరుగా కలిసి ఆహ్వానించిన సీఎం, డిప్యూటీ సీఎం.. గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన విషయాలను కూడా వివరించారు.


రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

బాధితులకు రూ.లక్ష ఎల్ఓసీ అందజేత


బాధిత కుటుంబీకులకు ఎల్ఓసీ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, జనవరి 24 : మండలంలోని హిమ్మత్ నగర్‌కు చెందిన పి.నగేశ్ వైద్య చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ.లక్ష ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. నగేశ్ తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులు భరించలేని అతడి ఆర్థిక స్థితిపై ఎమ్మెల్యే కడియం స్పందించారు. రూ.లక్ష ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబీకులకు బుధవారం అందజేశారు. వైద్య చికిత్సకు ఆర్థిక చేయూత నందించిన కడియంకు బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కరుణాకర్‌రావు, హిమ్మత్‌నగర్, తీగారం సర్పంచ్‌లు తాటికాయల అశోక్, గోనె జయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత


పట్టుకున్న రేషన్ బియ్యంతో పోలీసులు

కొడకండ్ల, జనవరి 24 : మండలంలోని హక్యా తండా క్రాస్ రోడ్డు వద్ద బుధవారం ఉదయం 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు. ఎస్సై శ్రవణ్ కుమార్ విలేఖర్లతో మాట్లాడుతూ పక్కా సమాచారంతో కాపుకాసి గజ్వేల్ వెళ్తున్న టాటా ఏసీ వాహనాన్ని తనిఖీ చేయగా 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించినట్లుతెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నిందితులు మాలోత్ గన్య, రాజేందర్, ముదావత్ నరేష్‌లు జీబీ తండాకు చెందిన గుగులోత్ రాజు, ధరావత్ మొగిలిల వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేసి గజ్వేల్ తరలిస్తున్నట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. బియ్యాన్ని, వాహనాన్ని జప్తు చేసినట్లు ఎస్సై వివరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై రమేశ్, హెడ్ కానిస్టేబుల్ కనకస్వామి, కానిస్టేబుల్ రఘుపతి, ఆర్ఐ శ్రీహరి పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

వరంగల్‌టౌన్, జనవరి 24: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం, 27న వారాంతపు యార్డు బంద్, ఆదివారం సాధారణ సెలవు ఉంటుందన్నారు. మార్కెట్‌లో సోమవారం నుంచి యథావిధిగా సరుకుల క్రయవిక్రయాలు జరుగుతాయని కార్యదర్శి సంగయ్య పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు, కార్మికులు, వ్యాపారులు గమనించి మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

అగ్నిపథ్‌కు పేదింటి అమ్మాయి

- ఇండియన్ ఆర్మీకి ఇంటర్ విద్యార్థిని ఎంపిక



రిటైర్డ్ కర్నల్ మాచర్ల భిక్షపతిని కలిసిన అర్చన

జనగామ టౌన్, జవవరి 24: పేదింటికి చెందిన ఓ విద్యార్థిని అగ్నిపథ్‌కు ఎంపికకావడంతో ఆ ఇంట్లో ఆనందం వెల్లివిరిసింది. తరిగొప్పులకు చెందిన మధ్య బోయిన అర్చన జనగామ పట్టణంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. జనవరి 9న చెన్నైలో జరిగిన అగ్నిపథ్ సెలక్షన్స్‌లో అర్చన పాల్గొంది. ఇందులో దేశం నుంచి 3వేల మంది విద్యార్థులు హాజరుకాగా.. తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. ఈ ముగ్గురిలో జనగామ జిల్లా నుంచి అర్చన ఎంపిక కావడంపై ఆమె స్వగ్రామంలో హర్షం వ్యక్తమైంది. బుధవారం అర్చన జనగామలో రిటైర్డ్ కర్నల్ మాచర్ల భిక్షపతిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. పేదరికం నుంచి వచ్చిన అర్చన ఎంతో పోటీ ఉండే అగ్నిపథ్‌కు ఎంపికై మన జిల్లాకే వన్నె తెచ్చారని కొనియాడారు. అర్చన తండ్రి మృతిచెందగా తల్లి కొమురవెల్లిలో గాజుల దుకాణం నడుపుతూ జీవనం వెల్లదీస్తోంది.

ఢిల్లీలో పరేడ్‌కు జనగామ విద్యార్థి


కడారి శివశంకర్

జనగామ కల్చరల్, జనవరి 24 : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో నిర్వహించే పరేడ్‌లో పాల్గొనే అవకాశం జనగామ విద్యార్థికి దక్కింది. జనగామ జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీకామ్ సెకండీయర్ చదువుతున్న కడారి శివశంకర్ ఎన్‌సీసీ క్యాడెట్‌గా శిక్షణ పొందాడు. ఇప్పటివరకు సికింద్రాబాద్‌లో నిర్వహించే పరేడ్‌లో పాల్గొన్న శివశంకర్‌కు ఢిల్లీలో నిర్వహించే పరేడ్‌లో పాల్గొనేందుకు బుధవారం ఆహ్వానం అం దింది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల తరఫున శివశంకర్ ఢిల్లీ పరేడ్‌లో పాల్గొననున్నాడు. కాగా, జనగామలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థి ఢిల్లీ పరేడ్‌లో పాల్గొంటుండడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



WANTED
★ హనుమకొండ, సుబేదారి ఏరియాలోని ప్రముఖ హోటల్లో పని చేయుటకు వాచ్‌మెన్, స్వీపర్ భార్యాభర్తలు కావలెను. వసతి మరియు జీతం. సం.ప్ర॥ సెల్ : 9866242881,9346997259
AJW-IAS

HOUSE FOR SALE
★ ములుగు రోడ్డు కాకతీయ కెనాల్ బస్టాపు గణపతి టెంపుల్ దగ్గర G+1 తో గల Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27418

కావలెను
★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJV-164647

PLOT FOR SALE
★ దేవన్నపేట 80 ఫీట్ రోడ్ అక్షర టౌన్‌షిప్‌లో 267 చ॥గ॥ల ప్లాటు (40x60) E/F ప్లాటు ముందు 30 ఫీట్ రోడ్ వెంచర్‌లో ఉన్నది. ధర చ॥గ॥కి 11,500/-. సంప్ర॥ 9959203713
AJW-177862

LAND FOR SALE
★ మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కాళ్లపూసపల్లి గ్రామం వద్ద 22 ఎకరాల వ్యవసాయ పట్టా భూమి అమ్మబడును. మూడు బావులు, మూడు మోటార్లు కలవు. సంప్ర॥ 7093385039, 8106498079
AJW-177858

KUDA PLOTS FOR SALE
★ హన్మకొండ సిటీకి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. సంప్ర॥ టి. రవి, సెల్ : 9533398666
AJW-177917

HOUSE FOR SALE
★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27419

CHANGE OF NAME
★ I, THOOM MANGAMMA (Old Name) H.No.2-6-717, Housing Board, Hanumakonda, T.S. have changed my name from THOOM MANGAMMA to RAPOL MANJULA (New Name) W/o. R. Ganesh babu in all my Records.
AJW-177866

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్ SPR School దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27415

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

బాలికలు చదవాలి, ఎదగాలి


స్టేషన్ ఘన్‌పూర్ కేజీబీవీలో మాట్లాడుతున్న సీడీపీఓ ఫ్లారెన్స్


జఫర్‌గఢ్ కస్తూర్బా విద్యాలయంలో అమ్మాయిల కళా ప్రదర్శన

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 24: బాలికలు మొదట చదువుపై ఇష్టాన్ని పెంచుకుని ఉన్నత విద్యావంతులు కావాలని, తద్వారా ఎంచుకున్న రంగంలో ఉన్నతస్థాయికి ఎదగడానికి కృషిచేయాలని స్టేషన్ ఘన్‌పూర్ సీడీపీఓ ఫ్లారెన్స్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో కేజీ బీవీలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవ వేడుకల్లో సీడీపీఓ మాట్లాడారు. ఆడ,మగ వివక్ష, ఆంక్షలు ఎవరూ చూపవద్దని, ప్రతీ ఒక్కరు అవకాశాలు కల్పించి స్వేచ్ఛగా ఎదగనివ్వాలన్నారు. పలు రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు పలురిని ఆకట్టుకున్నాయి. అనంతరం బాలికలకు వైద్యులు వైద్య పరీక్షా శిబిరం నిర్వహించారు. సమావేశంలో ఎస్‌ఓ రేణుక, వైద్యులు డాక్టర్ పద్మజ, డాక్టర్ లెనిన్, సూపర్‌వైజర్ సుజాత పాల్గొన్నారు.

- తరిగొప్పుల: జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారి గోవింద్ రజిత ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, ఎస్సై దూదిమెట్ల నరేష్ ముఖ్య అతిథిగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినుల ఇన్‌చార్జి హేమలత, అరుణ జ్యోతి, శోభరాణి, ఉపేంద్ర, సుహిత, విద్యార్థులు పాల్గొన్నారు.

- కొడకండ్ల : మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరళ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. బాలికలను కాపాడుకుందాం, చదవనిద్దాం, ఎదగ నిద్దాం అనే విషయాలపై విద్యార్థినులు దృశ్య రూపకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పేరం శారద, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

- లింగాలఘణపురం : జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు లింగాలఘణపురం మండలం బండ్లగూడెం కేజీబీ విద్యాలయంలో ఘనంగా జరిగాయి. స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో బాలికా విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో బాల్యవివాహాల పట్ల దుష్పరిణామాలపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ మాట్లాడుతూ సమాజంలో బాలికల అవశ్యకతను వివరించారు. ప్రతీ ఇంటికి బాలికతోనే ప్రేమానురాగాలు విలసిల్లుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాటం విజయ కుమారస్వామి, ఐసీడీఎస్ ఏసీడీపీవో విక్టోరియా, సూపర్‌వైజర్ హంసమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. లింగాలఘణపురం జడ్పీ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం మల్లికార్జున్ ఉపాధ్యాయులు పద్మ, పద్మజ, సుమతి, రాములు పాల్గొన్నారు.

- జఫర్‌గఢ్ : బాలికలు చక్కగా చదువుకుని భవిష్యత్తులో వెలుగుదివ్వెలుగా నిలవాలని జఫర్‌గఢ్ ఎస్సై మహేందర్ ఆకాంక్షించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జఫర్‌గఢ్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఎస్‌ఓ స్వప్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నేడు పురుషుల కన్నా ధీటుగా బాలికలు చదువు, ఉద్యోగాలు, కళలు, క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభను చాటుతూ ఉన్నతస్థితికి చేరుకుంటున్నారన్నారు.బాలికలు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అనుకున్నది సాధిస్తారన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక సమస్యలు ఎదురవు తాయన్నారు. బాలికల హక్కులు, రక్షణ, చట్టాలు వంటి తదితర అంశాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు. కాగా, ఈ వేడుకల్లో భాగంగా కస్తూర్బా బాలికలు ప్రదర్శించిన నృత్య, కళా ప్రదర్శనలు అబ్బురపరిచాయి. సమావేశంలో ఉపాధ్యాయినులు, బాలికలు పాల్గొన్నారు.

- పాలకుర్తి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ స్ఫూర్తిస్పందన మాట్లాడుతూ బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నవీన, ఉపాధ్యాయులు హైమావతి, సంధ్య, వాణిశ్రీ, సరిత, రజిత, సుప్రియ, శైలజ, స్వప్న తదిరులు ఉన్నారు.

ఘన్‌పూర్‌ను మునిసిపాలిటీ చేసేలా అభివృద్ధి చేశాం

- సర్పంచ్ సురేష్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సురేష్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 24: స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామాన్ని మునిసిపాలిటి చేసే తరహాలో అన్ని హంగుల్లో ఐదేళ్ల కాలంలో సమర్థవంతగా పాలకవర్గం, గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి చేశామని ఘన్‌పూర్ మేజర్ జీపీ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ తెలిపారు. బుధవారం జీపీ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్యే రాజయ్య సహకారంతో కోట్లాది రూపాయల ఫండ్స్ తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు. ఘన్‌పూర్‌ను మునిసిపాలిటిగా ప్రకటించడానికి కావలసిన అర్హతలు అన్ని ఉండేలా అభివృద్ధి చేయడంతో పాటు, గత ప్రభుత్వంలోనే మునిసిపాలిటీగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక, తీర్మానం కూడా పంపించామన్నారు. ప్రతీయేటా జనాభా సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రతీ ఏడు అభివృద్ధి చేసేది పెరుగుతుందన్నారు. అక్కడో ఇక్కడో ఏమైన పెండింగ్ పనులు ఉంటే వాటిని పూర్తి చేయించడమే కాకుండా జీపీడీఎఫ్ (గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ఫండ్) ద్వారా నిధులు కేటాయించే అవకాశం ఉన్నందున నిధులతో పనులు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, ఉప సర్పంచ్ నీల ఐలయ్య, కుంభం నరేందర్, శోభన్‌బాబు, కొలిపాక వేణు, నీలం సుజాత, గట్టు వాణి, చట్ల మంగ, సుమలత, లక్ష్మి, రమేష్‌కుమార్, కవిత, రేణుక, పొన్న భిక్షపతి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


సత్యనారాయణ

బచ్చన్నపేట, జనవరి 24 : మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన బత్తుల సత్యనారాయణ (30) అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 22వ తేదిన రాత్రి 8గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి వెళ్లిన సత్యనారాయణ తిరిగి రాలేదన్నారు. బంధువుల ఇళ్లల్లో గాలించినా సమాచారం లభించలేదన్నారు. కాగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నామని, వివరాలు తెలిసిన వారు తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సతీష్ తెలిపారు.

జీఓ 55ను తక్షణమే రద్దు చేయాలి

జనగామ కల్చరల్, జనవరి 24: నూతన హైకోర్టు నిర్మాణానికి రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీ భూములను కేటాయిస్తూ విడుదలచేసిన జీఓ నెం.55ను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ,హార్టికల్చర్ యూనివర్సిటీలలో 100ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదలచేసిన జీఓ 55ను రద్దుచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, యాకన్న, రామ్ చరణ్, అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మేడారం పనుల్లో జాప్యం చేయొద్దు

- దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్
- ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ కుమార్

మేడారం, జనవరి 24 : మహాజాతరకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దని దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ అన్నారు. వనదేవతల గద్దెల ప్రాంగణంలోని షెడ్డులో బుధవారం ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతోసమావేశమయ్యారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో పురోగతి కనిపించడం లేదని అహనం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనుల్లో అలసత్వం చేయొద్దన్నారు. అవసరమైతే మానవ వనరులను పెంచుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రాకాహారం, సాలహారం పెయింటింగ్, లైటింగ్ పనులతోపాటు క్యూలైన్ల మరమ్మతులను ఈనెల 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గద్దెల వద్ద గ్రిల్స్ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి ఫిబ్రవరి 10 వరకు పూర్తి చేయాలన్నారు. మహాజాతరకు ముందస్తుగానే భక్తులు అధిక సంఖ్యలో మేడారం వస్తున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులు నిలువెత్తుల బంగారం(బెల్లం) నేరుగా సమర్పించుకునేలా కన్వేయర్ బెల్ట్ పనులను వెంటనే ప్రారంభించి ఫిబ్రవరి 15లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి రాజేంద్రం పాల్గొన్నారు.

- పనులను పరిశీలించిన ఐటీడీఏ పీవో


పనులు పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో అంకిత్

మేడారం మహా జాతర అభివృద్ధి పనులను ఐటీడీఏ పీవో అంకిత్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ పనులు, మహిళలు దుస్తులు మార్చుకొనే గదులు, ఇన్‌ఫిల్టరేషన్ బావుల పూడికతీత, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు తదితర సౌకర్యాలను భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భారీ సంఖ్యలో వస్తున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కంపార్టుమెంట్లు, క్రాస్‌బాండ్లు, ఇసుక చదును పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఊరట్టం పరిసరాల్లోని తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. సరిపడా నీటి సరఫరా చేపట్టాలని, విద్యుద్దీపాల ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ స్థలాల వద్ద తాగునీటి సౌకర్యాలు, లైటింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఆదివాసీ మ్యూజియం పెయింటింగ్ పనులు ప్రారంభించాలన్నారు. ఆదివాసీ చరిత్ర తెలిపే బొమ్మలకు పెయింటింగ్, ఓపెన్ హంపీ థియేటర్ మరమ్మతుల పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఏపీవో వసంతరావు, ఇంజనీరింగ్ అధికారులు శంకర్, చందర్, సతీష్ తదితరులు ఉన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు


కార్మిక సదస్సులో మాట్లాడుతున్న రాజు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జనవరి 24 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపునిచ్చారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన మండల కార్మిక, కర్షక సదస్సులో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీజేపీ పాలనలో నిత్యా వసర సరుకుల ధరలు పెరగడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ ఈ నెల 26 నుంచి వచ్చే నెల 16 వరకు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కె.యాకయ్య, నాయకులు ఎం.మధుబాబు, పి.కిష్టయ్య, ఎల్.కుమార్, జి.వెంకటనర్సు, లాజర్, రవి, చిన్నరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.40 లక్షల గంజాయి పట్టివేత


గంజాయి చాక్లెట్‌ల వివరాలను ఫోన్‌లో చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

తొర్రూరు, జనవరి 24 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు తొర్రూరులోని ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో వెల్లడించిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ కృష్ణ తన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం మానుకోట పట్టణ శివారు ప్రాంతాల్లో వాహనాలను తనిఖీలు చేస్తుంన్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ షిఫ్ట్ డిజైర్ కారు అధికారులు ఆపినా, వెళ్లడంతో దానిని వెంబడించారు. వేగంగా వెళ్తున్న కారు నెల్లికుదురు మండలం లక్ష్మీపురం మెయిన్ రోడ్‌పై బోల్తాపడింది. ఎక్సైజ్ అధికారులు ఆ వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో ఉన్న 2 కేజీల ప్యాకెట్స్‌తో గల 100 గంజాయి ప్యాకెట్లను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రంపచోడవరం నుంచి కారులో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్నట్లు తమకు తెలిసిందని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు వివరించారు. నంద్యాల జిల్లా సిద్ధాపురం గ్రామానికి చెందిన కె.జయచంద్రుడు రంపచోడవరం నుంచి గంజాయితో ఉన్న వాహనాన్ని తొర్రూరు వరకు తరలించాలని, అక్కడి నుంచి మరొకరు ఆ వాహనాన్ని తీసుకెళ్తారని ట్రాన్స్‌పోర్టు ఒప్పందం కుదుర్చుకుని వస్తుండగా.. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీల్లో గంజాయి పట్టుబడిందని తెలిపారు. ఈ గంజాయి విలువ రూ. 40 లక్షలు ఉంటుందని, జయచంద్రుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని.. ప్రభుత్వం మాదకద్రవ్యాల రవాణాను, విక్రయాలను అరికట్టేందుకు గట్టి చర్యలు చేపడుతోందన్నారు.

ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి గంజాయిని చాక్లెట్‌ల రూపంలో తయారు చేసి.. తెలంగాణలో విక్రయాలు చేపడుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమీప దుకాణాలపై ఎలాంటి అనుమానాలు తలెత్తినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రెండు రోజుల క్రితం మహబూబాబాద్‌లోని రైల్వేస్టేషన్‌లో తరలిస్తున్న గంజాయి చాక్లెట్లను కూడా స్వాధీనం చేసుకోవడం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, సీఐ కృష్ణ, ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, టాస్క్‌ఫోర్స్ ఎస్సై హరీష్, ఎక్సైజ్ ఎస్సై రవళి, సిబ్బంది ఉన్నారు.

గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యం

- గ్రామ సభలో సర్పంచ్ ఏదునూరి రవీందర్


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ ఏదునూరి రవీందర్

చిలుపూర్, జనవరి 24 : గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేశానని సర్పంచ్ ఏదునూరి రవీందర్ తెలిపారు. బుధవారం మండలంలోని లింగంపల్లిలో కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ, ఐదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య, ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టడంతో పాటు, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించానన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ఇన్నాళ్ళు సహకరించిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొడుగు ఎల్లయ్య, సముద్రాల రజని, రచ్చ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఎల్లయ్య


వేం నరేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మంచాల ఎల్లయ్య

జఫర్‌గఢ్, జనవరి 24 : ఇటీవల ప్రభుత్వ సలహాదారుడుగా నియమితుడైన వేం నరేందర్‌రెడ్డిని స్టేషన్‌ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య కలిశారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి నరేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధిలో వెనుకబడిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా చేయూత నందించాలని కోరినట్లు తెలిపారు.

ఆగ్రోస్ కేంద్రాల తనిఖీ


కూనూరులోని ఆగ్రోస్ సెంటర్‌లో రిజిస్టర్‌లను తనిఖీ చేస్తున్న ఏఓ, తహసీల్దార్

జఫర్‌గఢ్, జనవరి 24 : మండలంలోని కూనూరు, జఫర్‌గఢ్‌లలోని ఆగ్రోస్ ఎరువుల కేంద్రాలను బుధవారం మండల తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, వ్యవసాయాధికారి దీప్తి దేవర సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆగ్రోస్ సెంటర్లలో రైతులకు ఎరువుల విక్రయం, కొనుగోలు, ఈ పాస్ యంత్రాల వినియోగం, స్టాక్ రిజిస్టర్‌లు, ఎరువుల నిల్వలు, లైసెన్స్, తదితర అంశాలపై తనిఖీచేసి, పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగ్రోస్ సెంటర్లను తనిఖీ చేశామన్నారు. రైతులకు ఎరువుల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగం, లైసెన్స్ కలిగి ఉన్నారా, లేదా, నిబంధనలను పాటిస్తున్నారా.. వంటి అంశాలను పరిశీలించామన్నారు.

కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న హర్షణీయం

లింగాలఘణపురం, జనవరి24: బీహార్ మాజీ ముఖ్యమంత్రి నాయీ బ్రాహ్మణ సమాజానికి చెందిన కర్పూరీ ఠాకూర్ శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానీ మోదీ నేతృత్వంలో 49వ భారతరత్న అవార్డును ప్రదానం చేయడం పట్ల జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం మండల కేంద్రంలో జరిగిన నాయీ బ్రాహ్మణ జిల్లా కమిటీ సమావేశానికి అధ్యక్షుడు జిల్లెల గణేశ్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్‌హర్షం, కోశాధికారి అరిగెల శ్రీరాములు లింగాలఘణపురం మండల అధ్యక్షుడు కేలపు లక్ష్మీనారాయణ, లింగాల ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

అందుబాటులో కుమ్మరుల సేవలు

బచ్చన్నపేట, జనవరి 24:ఇకనుంచి ప్రజలందరికి తమ సేవలు అందుబాటులో ఉంటాయని మండలంలోని కట్కూరు కుమ్మరుల సంఘం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో పండుగలకు, ఇతర శుభ, అశుభ కార్యక్రమాలకు తోచినవిధంగా వసూలుచేశారనే అభియోగంపై స్పందించి, అందరికీ అందుబాటు ధరలను నిర్ణయించామన్నారు. పెండ్లి కుండలకు రూ.1200, పట్నాలు వేసేందుకు రూ.4వేలు, బోనం కుండకు రూ.100, ఎవరైన మరణిస్తే ఉచితంగా కుండలు అందజేయాలని నిర్ణయిం చామన్నారు. కాగా, కుమ్మరుల సంఘం నిర్ణయంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

డ్రైవర్లు మద్యానికి దూరంగా ఉండాలి


జనగామ టౌన్, జనవరి 24 : డ్రైవర్లు మద్యానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్‌టీవో సింగం శ్రీనివాస్‌రావు అన్నారు. డ్రైవర్స్ డేను పురస్కరించుకుని బుధవారం జనగామ ఆర్టీసీ డిపోలో డీఎం జ్యోత్న్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు తగినంత విశ్రాంతి తీసు కోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హస్సెన్, మెకానికల్ ఇంజినీర్ శ్వేత, సెక్యూరిటీ సిబ్బంది, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వార్డు కమిటీల ఎన్నిక

జనగామ టౌన్, జనవరి 24: జనగామ పట్టణంలోని 2, 3 వార్డుల్లో కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నారు. బుధవారం పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వేమల్ల సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో కమిటీలను ఎన్నుకున్నారు. 2వ వార్డు అధ్యక్షుడిగా కందాడి సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాయిని రవీందర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలిగా కల్యాణం రేణుక, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రామగల్ల వెంకట్ ఎన్నికయ్యారు. 3వ వార్డు అధ్యక్షుడిగా మచ్చ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా జి.కరుణాకర్, యూత్ అధ్యక్షుడిగా కొలుపుల భాస్కర్, మహిళా అధ్యక్షురాలిగా నసిమా ఎన్నికయ్యారు.

వనదేవతల జాతరలను వైభవంగా నిర్వహిస్తాం

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇమ్మాన్యుయేల్ రాజ్


చిలుపూర్ మబ్బుగుట్ట జాతరలో వన దేవతలకు పూజలు చేస్తున్న ఇమ్మాన్యుయేల్ రాజ్

చిలుపూర్, జనవరి 24 : మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరలను వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మాన్యుయేల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని ఫతేపూర్-గార్లగడ్డ, లింగంపల్లి, చిలుపూర్ మబ్బుగుట్ట, శ్రీపతిపల్లి-కొండాపూర్ తదితర గ్రామాల్లో నెలకొన్న వనదేవతల జాతరలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం జాతరలో చేపట్టాల్సిన పనులతో పాటు, సమకూర్చాల్సిన కనీస మౌలిక సదుపాయాలను కమిటీ బాధ్యుల ను అడిగి తెలుసుకున్నారు. ఇమ్మాన్యుయేల్ రాజ్ మాట్లాడుతూ, జాతర ప్రదేశాల్లో సామూహిక మూత్రశాలలు, మరుగుదొడు, సీసీ రోడ్ల నిర్మా ణంతో పాటు, తాగునీటి వసతిని కల్పించేందుకు అవసరమైన నిధులను తమ పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర మంజూరు చేయిస్తారని పేర్కొన్నారు. జాతరలను విజయవంతం చేసేందుకు ప్రతీ కార్యకర్త సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, ఎంపీటీసీ దయాకర్, చిలుపూర్ గుట్ట మాజీ ఛైర్మన్ మూల నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నాగరబోయిన శ్రీరాములు, పార్టీ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేశ్, ఇన్‌చార్జి టి.మహేందర్, జాతర చైర్మన్ బోళ్ళ రాజ్ కుమార్, కండ్లకోలు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.